మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



### చట్టాలపై అవగాహన కల్పించాల్సిన

# బాధ్యత అధికారులదే

### జిల్లా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్



గ్రామంలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య,అధికారులు

**కృష్ణ,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి దేవాలయం వద్ద దళితులకు ఆలయ ప్రవేశం ఉందని బోర్డులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార సంఘటనలపై పోలీస్ రెవెన్యూ అధికారులు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. కృష్ణ జిల్లా ముడుమాల్ గ్రామంలో యాగవేంద్ర స్వామి ఆలయంలో దళితుడైన ఓబులేష్ పెళ్లి చేయకుండా కులవివక్ష పాటించిన సంఘటనపై గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ గ్రామంలో విచారణ చేపట్టింది. గ్రామ విచారణకు ముందు గ్రామంలోని అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలె విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఓబేలేష్, మరెప్ప, నాగప్ప, గంగమ్‌లు తమ పట్ల కుల వివక్ష పాటించి దేవాలయంలో పెళ్లిని నిరాకరించి అవమానపర్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ముడుమాల్ న్యాయ పోరాట కమిటి నేతలు,డిబిఎఫ్ శంకర్, పులి కల్పన మద్దిలేటి, కృష్ణ, పృథ్విరాజ్, నాగేష్‌లు కుల వివక్ష పాటించి అవమానించిన పూజారి ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణిని అరెస్టు చేసి జైలుకు పంపాలని ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని, భూసంస్కరణల చట్టానికి విరుద్ధంగా ఉన్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద దళితులకు ప్రవేశం ఉందని బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ముడుమాల్ సభ ద్వారా అదేశిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు శంకర్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ మదన్మోహన్, డిఎస్‌పి దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి కల్పన, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, మానవ హక్కుల నాయకులు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, కెఎన్‌పిఎస్ కృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముడుమాల్ గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు ఛైర్మన్,సభ్యులు సన్మానించారు.

### ఆరోగ్య మిత్రలకు కనీస వేతనాలు

# అమలు చేయాలి:సిఐటియు డిమాండ్



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్రలు చేస్తున్న సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. ఆరోగ్య మిత్రలు సిఐటియు కార్యాలయానికి వచ్చి జనరల్ బాడీ జరుపుకుని వారు చేస్తున్న రెండు రోజుల సమ్మెలో భాగంగా ప్లే కార్డ్సుతో నిరసనలు తెలిపారు. వారికి న్యాయంగా జిఓ 60 ప్రకారం రూ.22,500 రావాల్సి ఉందని, వారిని స్కిల్ వర్కర్ల కింద గుర్తించి కనీస వేతనాల ప్రకారం రూ. 26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కింద వారిని పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలని, గత 17 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ పథకంలో క్రియాశీలకంగా పని చేస్తున్నారని ఆ పథకం అమలులో మిత్రల పాత్ర కీలకంగా ఉందని కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్‌రాజు మాట్లాడుతూ వారు చేస్తున్న పోరాటం న్యాయ సమ్మతమైనదని, వారికి జీతాలు పెంచి పర్మినెంట్ చేయాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, లేనిచో సమ్మెను ఇంకా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చాలీచాలని వేతనాలతో వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. వారికి రూ.13,500 ఇస్తూ శ్రమను దోచుకుంటుందని తీవ్రంగా ఖండించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని నిరసన తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావును కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి గిరిప్రసాద్, చంద్రయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**గద్వాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసిఇ కాన్ఫరెన్సు హాల్ నందు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, వైద్య సేవల మెరుగుదల మరియు జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్య అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. హైరిస్క్ గల గర్భిణీ స్త్రీలకు గుర్తించి, ఎటువంటి మరణాలు సంభవించకముందే, వారికి నైపుణ్యంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఎఎన్‌యం మరియు ఆశాల ద్వారా గర్భిణీ స్త్రీలు యొక్క ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. గర్భిణీస్త్రీలకు ఆరోగ్యం మరియు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తుండాలని తద్వారా సమస్యలను తెలుసుకుని నివారణకు చర్యలు చేపట్టవచ్చాన్నారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌ల కొరతపై ప్రస్తావిస్తూ త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి, ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందితో పాటు, పరికరాలు, పర్యవేక్షణకు సంబంధించిన అంశాలను రిపోర్టు చేసి సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఆదేశించారు. వైద్యుల హాజరు మరియు వారి విధి సమయాలను సక్రమంగా పాటించాలని, డ్యూటీ టైమింగ్స్, చార్ట్స్ సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. ప్రజలు ఇతర జిల్లాలోని ఆసుపత్రులకు ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రికి, రిఫర్ అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారికి అన్ని అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుతూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌ఓ సిద్దప్ప, హస్పిటల్ సూపరిండెంట్ వినోద్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

### భూత్పూర్‌లో బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్



నిరసన తెల్పుతున్న బీఆర్‌ఎస్ నాయకులు,రైతులు

**భూత్పూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** రుణమాఫీ అందని రైతులు గురువారం నిర్వహింప తలపెట్టిన చలో ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమానికి మద్దతు తెల్పుతూ బయలుదేరిన బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తల్ని ముందస్తు చర్యగా భూత్పూర్ పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు.అనంతరం వారి వ్యక్తిగత పూఛీకత్తుపై విడుదల చేశారు.అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు వడ్ల బ్రహ్మయ్య,సత్తూర్ సదానంద్‌గౌడ్, చీపుర్ల తిరుపతయ్య, సత్తూర్ తిరుపతయ్యగౌడ్,మొహ్మద్ జహంగీర్,పిచ్చకుంట్ల శివయ్య,సత్తూర్ అంజయ్యగౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్య గౌడ్,మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం



ఛైర్మన్, వైస్ ఛైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

### ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

### అట్టహాసంగా ఏఎంసీ నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం

### మహబూబ్‌నగర్ మార్కెట్ ఛైర్‌పర్సన్ అనిత,

### వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్

### హాజరైన ఎమ్మెల్యే యెన్నం, ఎంపి మల్లురవి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో బెక్కరి అనిత ఛైర్‌పర్సన్‌గా, విజయ్‌కుమార్ వైస్ ఛైర్మన్‌గా విజయ్‌కుమార్‌తో పాటు కమిటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రుణమాఫీతో రైతాంగాన్ని రుణవిముక్తి చేశారని, ఆరు గ్యారంటీలతో పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కమిటీలో ముఖ్యమంత్రి అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఏఎంసి ఛైర్‌పర్సన్ బేకరి అనితరెడ్డి

# నేత్రపర్వంగా శ్రీ అంజన్న రథోత్సవం

### అగ్నిగుండంలో నడిచిన భక్తులు.. తీర్థావళితో ముగిసిన బ్రహ్మోత్సవాలు



స్వామివారి పల్లకిసేవ

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మండలంలోని లాల్‌కోట గ్రామంలో శ్రీ ఆంజనేయ ఈశ్వర వెంకటేశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం గురువారం తెల్లవారుజామున రంగు రంగుల పూలతో అలంకరించిన రథోత్సవంలో శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ వందలాదిగా తరలివచ్చిన భక్తుల సమూహంతో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణం కిక్కిరిసిపోయింది.స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవము ముందు వీరశైవ లింగాయత్ సభ్యుల ఆధ్వర్యంలో నందికోళ్ల సేవ కన్నుల పండువగా జరిగింది. బ్యాండ్ మేళాలతో పాటు అంజన్న నామస్మరణతో స్వామివారి రథోత్సవం పురవీధుల గుండా శివాలయంకు చేరుకుంది. అక్కడ ఉపవాస దీక్షలను చేపట్టి శివయ్య అగ్ని గుండంలో నడిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో శివయ్య భక్తులు ఓం నమశ్శివాయ అంటూ నడిచారు. గురువారం స్వామివారి తీర్థావళిలో స్వామివారి పల్లకిసేవ ఆయా కాలనీలలో తిరుగుతూ శ్రీ ఆంజనేయ నామస్మరణతో పల్లకిసేవ ముందుకు సాగింది. అడుగడుగునా భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ యువకుల భజన కీర్తనలు పాడుతూ రంగులు చల్లుకున్నారు. స్వామివారి పల్లకి ఊకచెట్టు వాగు వరకు చేర్చారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పెద్ద మంగళహారతితో దేవతమూర్తుల ఉత్సవాలు ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలలో శ్రీ మల్లికార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. దేవతామూర్తుల బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భక్తులకు శ్రీ ఆంజనేయస్వామి భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### సుపరిపాలనకు బీజం వేస్తున్న

# ప్రజా ప్రభుత్వం..

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం సుపరిపాలనకు బీజం వేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ మండలం, భవానీతండాలో రూ.5లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, రూ.20 లక్షలతో నిర్మిమచిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నా హయాంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, అలాగే మాట ఇచ్చిన ప్రకారం ప్రతి తండాకు రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ గ్రామ పంచాయతీ భవనం మనందరి మన చుట్టు ఉన్న నాలుగు తండాలకు చెందినదని, అందరు కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కోరారు. వచ్చే సంవత్సరం గ్రామ పంచాయతీకి కంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేసుకుందామని సూచించారు. పిల్లలను మంచిగా చదివించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఎంపిడిఓ కరుణశ్రీ, పంచాయతీరాజ్ ఎఈ రాములు స్పెషల్ ఆఫీసర్ పకీరన్న, మాజీ సర్పంచ్ పాండు, రవి, కృష్ణాజీ, చెన్నయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### బాలానగర్‌లో

# వ్యక్తి దారుణహత్య..

### పలువురిపై మృతుడి భార్య ఆరోపణలు

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ జానకి



హత్యకు గురైన పర్వతాలు



పర్వతాలు (ఫైల్)

**బాలానగర్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దాయపల్లి చౌరస్తా సమీపంలో గల స్పెక్ట్రా వెంచర్‌లో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాయపల్లి గ్రామానికి చెందిన సంపంగి పర్వతాలు (38) అనే వ్యక్తి పెద్దాయపల్లి చౌరస్తాలో టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి సుమారు 10 గం.ల ప్రాంతంలో స్పెక్ట్రా వెంచర్‌లో పథకం ప్రకారం నిందితులు మద్యం సేవించడానికి మృతుడిని తీసుకెళ్లి ఉంటారని, మద్యం సేవించి బీరుసీసా పగులకొట్టి దానితో గొంతుకోసి హత్య చేశారని తెలిపారు. ఊహించని పరిణామంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుడి భార్య అనసూయ సైతం పలువురిపై బహిరంగంగానే ఆరోపణలు చేయడం గమనార్హం. హత్యకు గురైన ప్రదేశాన్ని క్లూస్ టీంతో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సంఘటన స్థలాన్ని గురువారం ఉదయం మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి పరిశీలించారు. మృతుడు భార్య అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్సై తిరుపాజీ తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

# బూత్ లెవెల్ సర్వే ప్రణాళిక బద్ధంగా జరగాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



బూత్ లెవెల్ ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**గద్వాల , సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దిష్ట గడువులో పూర్తిచేసి పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఒంటెల్ పేట, ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాలల్లో గల బూత్ లెవల్ అధికారుల ఇంటింటి సర్వే పనులను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలు ఓటరు జాబితా సవరణ పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. కొత్త ఓటర్లను జాబితాలో నమోదు చేయడం, మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ అధికారుల రిజిస్టర్‌ను పరిశీలించి, ఆధార్ కార్డ్, ఫోటో సహా వ్యక్తిగత వివరాలు సక్రమంగా నమోదు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. అందేకాకుండా సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయడం ఎలా జరుగుతోందని తెలుసుకుని, ఆ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు వారికి సరైనా మార్గదర్శకాలు అందించారు. పోలింగ్ కేంద్రం నుండి ఓటర్ల ఇళ్లకు దూరం ఎంత ఉందో తెలుసుకొని. ఓటర్లు సులభంగా చేరుకునేలా సమీప ఎన్నికల కేంద్రాలను కేటాయించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులను గుర్తించి, వారికి ఓటరు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటా సర్వేలో పాల్గొంటున్నప్పుడు, ప్రజల అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించి, ఓటరు జాబితా సవరణలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మూడు ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్‌తో కలిసి సందర్శించారు.

గద్వాల కలెక్టరన కార్యాలయం వద్దగల ఈవీఎం గోడౌను, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్లలో భద్రతా ఏర్పాట్లు. పర్యవేక్షణా విధానాలను సమీక్షించారు.



బూత్ లెవెల్ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈవీఎం గౌడోన్ల వద్ద ఎఫ్ఎల్‌సి ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా నిర్వహించాలంటూ అధికారులకు ఆదేశించారు. గోడౌన్ల పరిసరాలను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థను తనిఖీ చేసి, దాని పనితీరును పరిశీలించారు. రిజిస్టర్‌లను పరిశీలించారు. గోడౌన్లలో అవసరమైన భద్రతా చర్యలు సరైన లైటింగ్ ఏర్పాటు ఉండాలని, అన్ని వసతులు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భద్రతా మౌలిక సదుపాయాలలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అధికారులకు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎన్నికల విభాగపు సూపరిడెంట్ నరేష్, గద్వాల తహసిల్దార్, బి.ఎల్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## సాహితి సత్యంకు బెస్ట్ ప్రిన్సిపాల్ ఎడ్యుకేటర్ అవార్డు



**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ(సత్యం) 2024 సంవత్సరానికిగాను బెస్ట్ ప్రిన్సిపాల్ ఎడ్యుకేటర్ దక్కించుకున్నారు. ఈ మేరకు తెలంగాణ రికగ్నయిజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణను అవార్డుతో సత్కరించారు. బెస్ట్ ప్రిన్సిపాల్ ఎడ్యుకేటర్ అవార్డుతో పాటు డిజిటల్ శాటిలైట్ స్కూల్ అవార్డు-హైదరాబాద్ వారిచే సాహితీ కాన్సెప్ట్ స్కూల్ బెస్ట్ శాటిలైట్ అవార్డును దక్కించుకుంది. అవార్డుల కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారు యాదగిరిశేఖర్‌రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు. బెస్ట్ శాటిలైట్ స్కూల్‌తో పాటు బెస్ట్ ప్రిన్సిపాల్ ఎడ్యుకేటర్ అవార్డులు దక్కించుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణను పలువురు ట్రస్మా సభ్యులు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతల అరెస్టు

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** సంపూర్ణ రైతు రుణమాఫీ కావాలని రైతు పక్షాన ఛలో ప్రజా భవన్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ నేతలను హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ అన్నారు. గురువారం మండల టిఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అంటే ఇదేనా అంటూ వారు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి. నారాయణగౌడ్, కోఆప్షన్ మెంబర్ ఖాజా, మండల మైనార్టీ సెల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాజీం, మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణగౌడ్, కురుమయ్య పాల్గొన్నారు.

## పథకాలు సాధించిన నివేదిత స్కూల్ విద్యార్థులు

**కొత్తకోట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేదీ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో చంద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకూ కొత్తకోట కు చెందిన నివేదిత స్కూల్ కి చెందిన విద్యార్థిని పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు. ఈ విద్యార్థులు గాడ్స్ అండ్ వారియన్స్ చోటు ఖాన్ కరాటే దు ఇండియా శిక్షణ తీసుకుంటున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య తెలిపారు. ఈ గెలుపొందిన విద్యార్థులను లాస్య, వల్లభ బంగారు పథకం హాఫీజ్, ఆదిత్య వెండి పథకం సాధించారు వారిని గురువారం స్కూల్ ఆవరణలో పథకాలు అందించి వారిని ఏవో బాలకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ వీణ, కోఆర్డినేటర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన మాస్టర్స్ జఫర్ ,సాదిక్ ,జి హరీష్ యాదవ్ లను వారు ప్రత్యేకంగా అభినందించారు. అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

## వెల్కిచర్లలో క్షయవ్యాధి నివారణ శిబిరం

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో గురువారం మండల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఏసీఎఫ్ క్యాంప్‌లో గ్రామానికి చెందిన దాదాపు 125మంది అనుమానితులకు స్ఫూటం, ఎక్స్ రే పరీక్షలు నిర్వహించా రు. 42మందికి తెమడ పరీక్షలు నిర్వ హించి శ్యాంపిల్స్‌ను జిల్లా ల్యాబ్‌కు పంపించినట్లు పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలిపారు. దగ్గు, దమ్ముతో శిబిరానికి వచ్చిన రోగు లకు డాక్టర్ మాధురి మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయవ్యాధి కార్యాలయ సిబ్బంది ఎస్‌టిఎల్ఎస్ బాలరాజు, ఎస్‌టిఎస్ రాజు, భూత్పూర్ పీహెచ్‌సీ సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, హెల్త్ అసిస్టెంట్లు శ్యామల, సునీత, శ్రీనివాస్ తో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

**ఆత్మకూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** కొత్తకోట ఓటర్లను చేర్పించే విధానంపై గ్రామ పంచాయతీల పరిధిలో అధికారులు ఓటరు జాబితా పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి వివరించారు. ఈ మేరకు గురువారం రోజు ఆత్మకూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల నేతల ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఓటరు జాబితాకు సంబంధించి జాబితాను ఆయా గ్రామ సచివలయాలలో ప్రత్యేకంగా పెట్టడం జరిగిందని కొత్త ఓటర్లు చేరే విషయంపై ఈ నెల 21 లోపుగా విధిగా దరఖస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి పంచాయతీ అధికారులు మండల అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎంపీడీఓ సుజాత తహశీల్దార్ రాజు, ఎంపీఈఓ శ్రీరాంరెడ్డి ఇతరులతో పాటుగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి

## వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం 4వ వార్డ్ లో ఏర్పాటు చేసిన వినాయక మండప పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు జెసిబి రాములు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోయేజ్, రాములు యాదవ్, మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సాయిలు యాదవ్, మునగారి కృష్ణ, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

## దళితునికి న్యాయం చేయండి దళిత సంఘాల వినతి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 19ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన దళిత లింగన్నకు న్యాయం చేయాలని ఆత్మకూరు మండల దళిత సంఘాల నాయకులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు గురువారం రోజు ఆత్మకూర్ తహశీల్దార్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని పరిమళ కాలనీకి చెందిన లింగన్న గత 40 సంవత్సరాలుగా 51 సర్వే నంబర్లు గుడిసె నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తుండగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు గుడిసెను తొలగించేందుకు నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దళిత కులానికి చెందిన లింగన్నకు గత పంచాయతీ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ధ్రువీకరణ చేయడంతో గుడిసె ఏర్పాటు చేసుకొని నివాసం కొనసాగిస్తున్నాడని ప్రస్తుతం కొంతమంది బడా నాయకుల ఒత్తిడి మేరకు మున్సిపల్ కమిషనర్ దళిత లింగన్నను ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలకు కొనసాగిస్తున్నాడని వారు ఆరోపించారు. తక్షణమే ఆత్మకూర్ తహశీల్దార్ స్పందించి దళితునికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. తహశీల్దార్ కు వినతి పత్రం సమమర్పించిన వారిలో ఎమ్మార్పిఎస్ నాయకులు మాసన్న ,జగ్జీవన్ కమిటీ నాయకులు ,జనకిరాములు,సిపిఐ మండల కార్యదర్శి రాబర్ట్ సిపిఎం మండల కార్యదర్శి రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అజయ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆత్మకూరు మండల కార్యదర్శి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



దళిత సంఘాల ఆధ్వర్యంలో
తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# ఎన్నికల ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలి..

**గద్వాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు తప్పులు లేని పక్కా ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటరు జాబితా సవరణలో ఇంటింటి సర్వే కీలకమని, ఇంటింటి సర్వేను బూత్ లెవల్ అధికారుల ద్వారా నిర్విరామంగా చేపట్టాలని సూచించారు. ఈ సర్వేలో కొత్త ఓటర్ల నమోదు, ఫోటో మార్పులు, చిరునామా సవరణలు, ఇతర సవరణలు పకడ్బందీగా చేయాలని, తప్పులేమి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతీ తహసిల్దార్ తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు పనితీరును క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి ఓటరు జాబితా సవరణ సక్రమంగా పూర్తి కావాలని ఆదేశించారు. ఈక్వీ రేషియోను పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఉన్న ఓటర్లకు బూత్ లెవల్ అధికారుల పేర్లు, వారి కావటాక్ట్ వివరాలు తెలియజేసేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫారం 6 నుండి 8 వరకు నిర్ణీత సమయంలో పూర్తిగా పూర్తివ్వాలని ఫారం 8 ద్వారా మరణించిన వ్యక్తుల వివరాలు సేకరించి ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని హోటల్ జాబితా నుండి వారి పేర్లను తొలిగించాలని సూచించారు. ఈ ప్రక్రియను నిర్దిష్టమైన సమయపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రాఫ్ట్ ఫోటో జాబితా విడుదలకు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఓటరు జాబితా రూపకల్పనకు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో స్వీప్ ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు నిర్వహిస్తున్న రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాస్ రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, ఎన్నికల విభాగం సూపరిడెంట్ నరేష్, అన్ని మండలాల తహసిల్దార్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న
పధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టర్

# 21లోగా వార్డుల ఓటర్ జాబితాపై అభ్యంతరాలను తెలిపాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో సమావేశం

**ఇటిక్యాల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా ఈ నెల 13న ఓటర్ జాబితా ముసాయిధా ను విడుదల చేశామని వాటిలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 లోగా పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేయవచ్చని అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని ఎంపీడీవో మహ్మద్ హజార్ మొహియుద్దీన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాలలో వాగుల వారీగా ఓటర్ జాబితా ముసాయిదాను ఈనెల 13న పంచాయతీలలో విడుదల చేయగా ఆ నేపథ్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎంపిడిఓ ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాలలో గల ఓటర్లందరిని ఆ గ్రామాలలో వార్డుల వారిగా కేటాయించామని అందులో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ వేరు వేరు వార్డులలో నమోదు అయి ఉంటే అలాంటి వారిని గుర్తించి ఒకే కుటుంబానికి చెందినవారు ఉంటే వారిని కూడా అదే వార్డులో చేర్చేందుకు అవకాశం ఉందన్నారు. అలాంటివారిని గుర్తించి ఈనెల 21 లోగా బిఎల్ఓ లకు అభ్యంతరాలను ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 28న వార్డుల వారిగా పూర్తిస్థాయి కొత్త ఓటర్ జాబితా ముసాయిదా ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా విడుదల చేయనుందని అందుకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వార్డుల వారిగా ఓటరు జాబితా అందుబాటులో ఉందని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే పార్టీల ప్రతినిధులు అలాగే ఓటర్లందరు తమ అభ్యంతరాలు తెలియవచ్చాన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంపీడీవో తో మాట్లాడుతూ చాలా చోట్ల ఒక్కరికి రెండు మూడు ఓట్లు ఉన్నాయని అలాంటి ఓటర్ల వల్ల పోటి చేసిన అభ్యర్థుల కు చాలా ఇబ్బందులు ఉంటాయని సూచించారు. అలాంటి ఓటర్లందరిని తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వారితో మాట్లాడుతూ చనిపోయిన వారు. అలాగే డబుల్ ఓటర్లందరిని తొలగించడానికి మాకు ఎలాంటి అధికారం లేదని వారికి వివరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, బిజెపి మండలాల పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా, జగదీశ్ రెడ్డి, బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు మణికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ జయరాం తదితరులు ఉన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఎంపీడీవో మహ్మద్
అజార్ మొహియుద్దిన్ పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు

# క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు..

### బి రవి కుమార్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** విద్యార్థులు, క్రమశిక్షణ పట్టుదలతో నే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు దేశభక్తి, సేవ భావము అలవర్చుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాల్సిన అవసరం విద్యార్థులు ,యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్న ప్రాయంలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, శ్రీదేవి, సచ కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం, వైస్ ప్రెసిడెంట్ డి.కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలా రాణి, తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న బి రవి కుమార్



హాజరైన తెలంగాణ మైనార్టీ బాలికలు

# భూత్పూర్ పీఆర్‌టీయు టీఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### - హాట్రిక్ అధ్యక్షుడిగా సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** ప్రోగ్రెస్సీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ)తెలంగాణ స్టేట్ భూత్పూర్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో యాదయ్య అధ్యక్షతన ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారి ఉపేంద్ర పరిశీలకుడు కృష్ణయ్య సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఇదివరకు రెండు పర్యాయాలు పనిచేసిన భూత్పూర్ పట్టణానికి చెందిన సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్‌ను తిరిగి ముచ్చటగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికై హాట్రిక్ సాధించారు. అధ్యక్షుడిగా సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా సాయిరాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా దస్తయ్య, మహిళా కార్యదర్శిగా జ్యోతి, కార్యదర్శిగా రాంప్రభు, మహిళా ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురామిరెడ్డి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సుధీర్ఘమైన పోరాట చరిత్ర పీఆర్‌టీయూ టీఎస్‌కు ఉందని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా ఉపేందర్‌రెడ్డి, పర్యవేక్షకులుగా కృష్ణ, సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు విశ్వం, సురేష్‌రెడ్డి, యాదయ్య, సాయిరాంగౌడ్‌తో పాటు మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు హాజరయ్యారు.





పీఆర్‌టీయూ టీఎస్ భూత్పూర్ శాఖ నూతన కార్యవర్గం

# బాలికలు పోలీస్ శాఖ అండగా ఉంటుంది:ఎస్సై స్వాతి

**ఇటిక్యాల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో ఆకతాయిలు బాలికలను వేధిస్తే అలాంటివారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్సై స్వాతి అన్నారు. గురువారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలోని పాఠశాలలో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల పరిరక్షణ విభాగం, ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా కోదండపురం ఎస్ఐ స్వాతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వాతి చైల్డ్ లీగల్ అధికారి శివ మాట్లాడుతూ బాలలకు ఎదురయ్యే సమస్యలు, బడి బయట పిల్లలు, బాల్య వివాహాలు, బాలకార్మికులు, బాలల చట్టాలపై అవగాహన కల్పించి, బాలలపై ఎలాంటి వేదింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందన్నారు. ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని వివరించారు. గ్రామంలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకురండి అని చెప్పడం జరిగింది. 0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలబాలికలు అందరికి ఎలాంటి సమస్య వచ్చినా 1098, 100, టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, జిల్లా చైల్డ్ లీగల్ ప్రొటెక్షన్ అధికార శివ చైల్డ్ సోషల్ వర్కర్ లక్ష్మి, పాఠశాల హెచ్ఎం అంగన్‌వాడి టీచర్లు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



బాల కార్మిక చట్టాలపై మాట్లాడుతున్న ఎస్ఐ స్వాతి

# పంటల దిగుబడికి రైతులు సలహాలు తీసుకోవాలి

**ఇటిక్యాల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** సీజన్లో రైతులు సాగు చేసుకున్న పంటలు పత్తి వేరుశనగ పంటలకు వచ్చే తెగుళ్లను అరికట్టేందుకు సరైన మందులను రైతులు పిచికారి చేసి పంట దిగుబడి సాధించవచ్చని జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ రైతులకు వివరించారు. గురువారం మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామ శివారులో సాగుచేసిన పత్తి, వేరుశనగ పంటలను మండల వ్యవసాయ అధికారి రవికుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పత్తి ,వేరుశనగ పంటలను మండలవ్యవసాయ అధికారి రవికుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పత్తికాయ దశలో ఉందని రసము పీల్చు పురుగు ఉత్పత్తిని తగ్గించడానికి సరైన మందులను పిచికారి చేయాలన్నారు. అలాగే వేరుశనగ పంటకు ఆత్మహత్య తెగుళ్లు తగ్గించడానికి కూడా సరైన మందులు పిచికారి చేసి దిగుబడి పొందవచ్చని రైతుల పంట సాగులో దిగుబడి పండెందుకు పంటలకు పట్టే తెగులను అరికట్టేందుకు కూడా వ్యవసాయ అధికారులు సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలించి సలహాలు ఇస్తున్న జిల్లా ఇంచార్జి

## కొత్తమొల్గరలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**భూత్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలో గురువారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దరేవల్లిలో రికార్డులో స్థాయిలో లడ్డు వేలం

### రూ.2,10,000లకు దక్కించుకున్న ఆంధ్ర శ్రీను



**బాలానగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోనే పెద్దరేవల్లి లడ్డూ సవాల్ రికార్డు సృష్టించింది. బుధవారం రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామంలో పెద్ద గణపతి వద్ద పోటాపోటీగా జరిగిన లడ్డూ వేలంలో ఆంధ్ర శ్రీను రెండు లక్షల పదివేల రూపాయలకు దక్కించుకున్నారు. గత 12 రోజులుగా భక్తుల పూజలు అందుకున్న గణనాథుడి లడ్డు వేలం పాటలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని ఆంధ్ర శ్రీను తెలిపారు. కార్యక్రమంలో పెద్ద వినాయక సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం





రాజకీయ నాయకులకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

**ఉప్పునుంతల, సెప్టెంబరు19 ప్రభాతవార్త:** ఓటరు లిస్టు విడుదలపై మండలంలోని అన్ని రాజకీయ పార్టీలతో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరులిస్టు విడుదల, వాటిపై అభ్యంతరాలపై ఈ నెల 23 వరకు అభ్యంతరాలు ఎంపిడిఓ మోహన్‌లాల్ స్థానిక రాజకీయ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు కొత్తరవిందర్‌రావు, సిపిఎంమండలకార్యదర్శి నాగరాజ్, డీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** తహసిల్దార్‌గా ప్రమీల బాధ్యతలు స్వీకరించడంతో గురువారం స్థానిక రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి కుమారస్వామి, బ్రంగి గోపాల్‌తో పాటు మర్రిపల్లి రేషన్ డీలర్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఉప తహసిల్దార్ కేశవ్ బాధ్యతలు స్వీకరించడంతో రేషన్ డీలర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



## టిపిసిసి అధ్యక్షుడికి సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (టిపిసిసి) నూతన అధ్యక్షుడిగా ఇటీవల నియమించ బడ్డ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూద న్‌రెడ్డి బుధవారం రాత్రి హైదరాబాద్‌లో నియోజకవర్గ మండల అధ్యక్షుల సమక్షంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, భూత్పూర్ మండల మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి, భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, లిక్కి నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలి

**పాన్‌గల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో కుడా రాణిం చాలని మాజీ ఎంపీటీసీ హైమావతి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్ ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని బాలుర బాలి కల ఉన్నత పాఠశాల మైదానంలో ప్రత్యేక క్రీడల సమాఖ్య (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారం భించారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ సుధీర్ రెడ్డి ,ఎస్‌జిఎఫ్ సురేందర్ రెడ్డి, ఎంపీడీఓ గోవిందరావు ,మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు ప్రధాన ఉపాధ్యాయులు నరేందర్, విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్లు మహేశ్వరి రెడ్డి, గోవిందు, శ్యామల , అనిల్, రాజేందర్, షబ్బీర్, రామ్మోహన్, పద్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

## వానరానికి అంతక్రియలు

**పెబ్బేరు సెప్టెంబర్19 ప్రభాతవార్త:** పెబ్బేరు నుంచి వనపర్తి మార్గమధ్యలో నాసానల్లి దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన వానరానికి (కోతి హనుమం తునికి) చలించిపోయిన హనుమాన్ భక్తుడు కంచ ఆంజనేయులు మానవత్వాన్ని చాటే విధంగా వానరానికి అంతక్రియలు పూర్తి చేశారు. సాంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారం నిర్వహించి మానవతా దృక్పథం చాటుకున్న బిజెపి పెబ్బేర్ పట్టణ అధ్యక్షులు కంచ ఆంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్ పెబ్బేర్ మున్సిపల్ హిందూ జాగృతం సభ్యులు వీరిని గ్రామస్తులు అభినందించారు.



దహన సంస్కారాలు చేస్తున్న హిందూ జాగృతం సభ్యులు

## మహిళ కానిస్టేబుల్‌కు నివాళులు

**మృతి చెందిన కానిస్టేబుల్ శ్రావణికి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**పెబ్బేరు సెప్టెంబర్19 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన శ్రావణి అనే మహిళ కానిస్టేబుల్ ప్రమాదవ శాత్తు కారు లారీ ఢీకొని చనిపోయిన విష యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి యాపర్ల గ్రామానికి వెళ్లి శ్రావణి భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులర్పిం చడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించడం జరిగింది.శ్రావణి అకాల మరణం పోలీస్ వ్యవస్థకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ గౌడ్, వనపర్తిజిల్లా కాంగ్రెస్‌పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య,పిఆర్ఓ భాస్కర్,చిదంబర్ రెడ్డి,పెద్దమందడి సోషల్ మీడియా గట్టు రాజు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



శ్రావణికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 19 ప్రభా తవార్త:** పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల యశోద కేర్ ఆసుపత్రి, లయన్స్ క్లబ్ నారా యణపేట వారి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ శుక్రవారం పాతగంజ్‌లో జరిగే యశోద కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు మహిళా, యువతుల ఆరోగ్య సమస్యలపై నిర్వహించే ఉచితమెగా వైద్య శిబిరాన్ని మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు ప్రీతిరెడ్డిలు అన్నారు. ఈ శిబిరంలో గర్భధారణ సమస్యలు హార్మోన్ల అసమతుల్యత, లైంగిక ఆరోగ్య సమస్యలు, ఎండోమెట్రోసిస్, సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్సతో పాటు ల్యాబ్ పరీక్షలు స్కానింగ్‌లు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఉచిత వైద్యశిబిరం కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

## సూక్ష్మజీవుల స్వరూపంపై రంగోలి

**జడ్చర్ల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గురు వారం సూక్ష్మజీవుల స్వరూపం అనే అంశం పై రంగవల్లుల (ముగ్గుల పోటీ) పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.సుకన్య మాట్లాడుతూ కంటికి కనపించని అతి సూక్ష్మమైన నిర్మాణం కలిగిన సూక్ష్మ జీవుల నిర్మాణాన్ని వివిధ రంగులతో ఆకర్షణీయంగా, ఎంతో సృజనాత్మకతతో తీర్చిదిద్దిన విద్యా ర్థులను అభినందించారు. సూక్ష్మ జీవుల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడానికి మైక్రో బయాలజీస్ట్స్ సొసైటీ ఇండియా (ఎంబిఎస్ఐ) సహకారంతోఈ పోటీలను నిర్వహించారని మైక్రోబయా లజీ విభాగాధిపతి డా.ఎ.మాధురి తెలిపారు. కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొని సూక్ష్మజీవులఆకారాలను వర్ణించే రంగు రంగుల ముగ్గుల రూపంలో తమ సృజనాత్మక ప్రతిభను చాటారు.కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డా.బి.సదాశివయ్య, డా.నాగలక్ష్మి, కె.లత వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



సూక్ష్మ జీవుల ఆకారంలో రంగవల్లులు వేస్తున్న విద్యార్థినులు

## నేడు అన్నాసాగర్‌లో దివ్యాంగుల రాయితీ టికెట్ బస్సుపాస్ క్యాంప్

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో నేడు దివ్యాంగుల కోసం ఆర్టీసి బస్సులో ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం ఇవ్వనున్న టికెట్ రాయితీపై నేడు క్యాంపు సమావేశం ఉంటుందని మైన్స్ రేట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్‌రాజు తెలిపారు.ఈ క్యాంపులో దివ్యాంగులు 40 శాతం పై గల సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫొటో, రూ.50లు తీసుకుని గ్రామంలోని రైతు వేదిక దగ్గరికి రావాలన్నారు. గ్రామంలో జరిగే క్యాంపు ను దివ్యాంగులు, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గోనెల రాధాకృష్ణకు ఘన సత్కారం

**జడ్చర్ల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** జడ్చర్లలో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాహిత్య పరిషత్ కార్యవర్గ సమావేశంలో గోనెల రాధాకృష్ణను ఘనంగా సత్కరించారు. కళా సేవకు డుగా సేవలందిస్తున్న గోనెల రాధా కృష్ణకు జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సభ్యుడు ఉమంతల మహేశ్వర్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మహేశ్వర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని సంప్రదాయాలు పెంపొందిస్తూ విద్యార్థుల్లోని దేశభక్తిని పెంపొందిస్తూ,విద్యార్థులులో కళనుప్రోత్స హిస్తూ, జాతీయసమైక్యతను చాటుతున్న రాధా కృష్ణను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. సాంస్కృతిక, సామాజిక, భక్తి, ధార్మిక, సాహిత్య రంగంలో సేవలందించిన కళాభిమానుడిగా సేవలంది స్తున్న రాధాకృష్ణకు అభినందనలు తెలిపారు. కార్య క్రమంలోజాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షురాలు పద్మలీల,కిరణ్మయి, నోముల కృష్ణయ్య, జానకిరాములు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



రాధాకృష్ణను సత్కరిస్తున్న సభ్యులు

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ ఉత్సవాలు

**సహకరించిన సిబ్బందిని సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్ టౌన్,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రం లో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సత్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ సిబ్బందితో పాటు మీడియా సభ్యులను సైతం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రశాంతతకు మారు పేరని, గణేశ్ ఉత్సవాలు ఎలాంటి చిన్న ఇబ్బంది లేకుండా ముగియడంతో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలి పారు. కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ పావని, బి. మల్లి కార్జున్, నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్‌గుప్తా, చంద్రకాంత్‌గౌడ్, సాయి ఫైనాన్స్ శ్రీను, గణేష్‌కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, శంషొ ద్దీన్, వాకిటి శ్యామ్, బోయ రవికుమార్, కావలి తాయప్ప, మందుల నరెందర్, కట్టా వెంకటేష్, నగేశ్, వాకిటి హన్మంతు, ఫయాజ్,అబ్దుల్ రహమాన్, నయుం,అసముద్దీన్, వాకిటి ఆంజనేయులు, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాల్లో సహకరించిన అన్ని శాఖల సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే

## నామినేటెడ్ పోస్టుల భర్తీలో యువతకు ప్రాధాన్యత

**ఉప్పునుంతల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** నామినేటెడ్ పోస్టుల భర్తీలో మండలానికి చెందిన యువ నాయకులకు ప్రాధాన్యత పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది.అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన గోపిరెడ్డి రమేష్‌రెడ్డికి మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా నియ మించారు.ఈయన మండల కిసాన్‌సెల్ అధ్యక్షునిగాకొనసాగుతు న్నారు.గత ఎన్నికల్లో చురుకుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేసిన ఆయనకు సముచిత స్థానం దక్కిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచేసిన వంద్యాల మల్లారెడ్డికి మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా నియమించారు.ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా కొనసాగారు. పార్టీకోసం కష్టించి పని చేసిన ఆయనకు కమిటీలో చోటు కల్పించారు. మండల పరిధిలోని దేవదారికుంట తండాకు చెందిన రాత్లావత్ కృష్ణకు డైరెక్టర్‌గా అవకాశం దక్కింది.ఈయన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి వ్యవహరించి,గత ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశారు.మండలానికి చెందిన ముగ్గురు యువ నాయకులకు నామినేటెడ్ పోస్టులు వరించడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీకోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ సంక్షేమపథకాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్లుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డా.వంశీకృష్ణకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



మార్కెట్ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

## శాంతిని కాంక్షించే ప్రవక్త బోధనలు యావత్ మానవళికి దిక్సూచి

◆ కల్వకుర్తి సీఐ నాగార్జున ◆ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ముస్లిం యువకులు నడవాలి : మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** శాంతి, కరుణ సోదర భావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవళికి దిక్సూచి లాంటివని మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ముస్లిం యువకులు నడవాలని కల్వకుర్తి సీఐ నాగా ర్జున, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్‌లు అన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సహకారంతో అల్విజాన్ మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సీఐ నాగార్జున, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ మ్మద్ ప్రవక్త బోధనలైన, భగవద్గీత, బైబిల్ సారాంశాలైన మనకు చెప్పేది మంచి విషయాలేనని, ప్రతి మతం వారు విద్వేశాలు వదిలి శాంతియుతంగా జీవించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.రక్తదాన శిబిరంలో 58మంది ముస్లిం యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు లయన్స్‌క్లబ్ రక్తదాన శిబిరం ఇన్‌చార్జిలు విజయ్,కమలలు తెలిపారు. అంతకు ముందు అల్విజాన్ మస్జీద్ ఉత్సవ కమిఈ అధ్యక్షులు తాహేర్ అలీ ఆధ్వర్యంలో మస్జీద్ వద్ద నుంచి ముస్లిం యువకులు, చిన్నారులు భక్తి పాటలతో పట్టణంలోని ప్రధాన పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో అల్విజాన్ మస్జీద్ కమి టీ ఉపాధ్యక్షులుమక్సూద్, సభ్యులు ఖాదర్,అంజద్‌ఖాన్, జనతా ఖాదర్, సాధిక్, అష్షు, అచల్, మహమూద్, ఇసాక్, మజహర్, గౌస్, ఉస్మాన్, ఆసీఫ్, రఫీ బురాన్ తదితరులు ఉన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ నాగార్జున, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్‌లు

## నేటినుండి తిరుమలాపూర్‌లో మండలస్థాయి ఆటల పోటీలు

■ పోటీలకు సహకరించిన గ్రామ ప్రముఖులు

■ కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**రాజాపూర్,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మండలంలోని తిరుమలా పూర్ గ్రామంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలు నేటి నుండి ప్రారం భమవుతాయని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఆటల పోటీల నిర్వహణకు అవసరమయ్యే క్రీడా దుస్తులు, ఇతర ఆట వస్తువుల కొరకై గ్రామానికి చెందిన కొందరు దాతలు ముందుకు వచ్చి ఆర్థికసాయం చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలకు ఆర్థిక సాయం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, మండల నాయ కులు మామిళ్ల బుచ్చిరెడ్డి, చుక్క నరసింహులు, తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, చాకలి లింగం, మేకల బాలయ్య, గుర్రంకాడి రాజు, మేకల శ్రీనివాస్, చింతకింది కృష్ణ, పోలేపల్లి చంద్రయ్య, మంగలి ఆంజనేయులు, వడ్డె గోపాల్,చుక్క రమేష్, ఎండి రహమద్ పాషాలు తదితరులు కలిపి రూ.80 వేలఆర్థిక సహాయం అందించారు.అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.15 వేలు, యువ పారిశ్రామిక వేత్త కట్ట సంతోష్‌కుమార్ 20 వేలు,బంగారి వెంకటేష్ రూ.10 వేలు, గుర్రంకాడి యాదగిరి రూ.10 వేలు, పోలేపల్లి నరేష్ రూ.10 వేలు విలువ చేసే 20 కుర్చీలను పాఠశాలకు విరాళంగా అందజేశారని తెలిపారు. చుక్క మల్లయ్య రూ.5వేలు, తిరుమలాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు పుల్లారెడ్డి రూ.5 వేలు, పట్ల రఘునందన్‌రెడ్డి (ఉపాధ్యాయులు) రూ.5 వేలు అందజేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వ హించే మండలస్థాయి ఆటల పోటీలకు అలాగే పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేయూత నందించినందుకు పాఠశాల తరపున ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని, అలాగే గ్రామస్తుల సహాయ సహకారాలు పాఠశాలపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన కోరారు.



క్రీడలకు ఆర్థిక సాయం అందజేసిన నాయకులు

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జాతీయ నమూనా సర్వే మెటీరియల్ ఆవిష్కరణలో డీఈఓ రవిందర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** జాతీయ నమూనా సర్వే (న్యాస్)లో మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో ఆరవ తరగతి విద్యార్థుల కొరకు సాంఘిక శాస్త్రం స్టడీ మెటీ రియల్ (మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు) జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ విడుదల చేశారు. ఈ మెటీరియల్‌ను జిల్లాలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం సభ్యులను డిఈఓ అభినందించారు. అలాగే అన్ని సబ్జెక్టుల ఫోరం వారు కూడా ఈ రకమైన మెటీరియల్ తయారు చేసినట్లయితే జాతీయ నమూనా సాధన సర్వేలో జిల్లా మంచి స్థానంలో ఉంటుందని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, సిఎంఓ బాలుయాదవ్, సాంఘికశాస్త్ర ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రతంగ్ పాణిరెడ్డి, జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌గౌడ్, సభ్యులు శివరాజ్, బురాన్, శివకుమార్ పాల్గొన్నారు.



నమూనాను ఆవిష్కరిస్తున్న డీఈఓ రవిందర్

## నియోజకవర్గ స్థాయిలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు

■ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్,సెప్టెంబరు19 ప్రభాతవార్త:** మండలంలో నిర్వ హించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ గురుకులాలు కెజిబివి విద్యార్థినీ, విద్యార్థులకు అండర్ 14,అండర్ 17 బాల బాలికలకు కబడ్డి, ఖోఖో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు పెద్దపీట వేసి వారికి నియోజకవర్గ స్థాయిలో ఒక స్పోర్ట్స్ హబ్బు లు ఏర్పాటు చేస్తామని జాతీయ,రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరుకు కృషి చేస్తామని విద్యా ర్థులు ఇష్టపడి సామర్థ్యాలను వినియోగించుకుని పోటీపడి గెలు పొంది జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని కోరారు. కార్య క్రమంలో పిడిలు రాజేశ్వరి పరంజ్యోతి, ఈశ్వర్, నరేష్, రూప, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవాణి, మీనాకుమారి, సౌమ్య, రాఘవేందర్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు కట్ట సురేష్, బాల్చేడ్ మల్లికార్జున్ పాల్గొన్నారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి కెటిఆర్, హరీష్‌రావు పరామర్శ

**శ్వేతా లక్ష్మారెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి**



శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న కెటిఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి ఏకాదశ దినకర్మ నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని ఆవంచ గ్రామంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు హాజరై శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. లక్ష్మారెడ్డిని పరామర్శించి తమ సాను భూతిని ప్రకటించారు. వీరితో పాటు మాజీ మంత్రులు నిరంజ న్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, జైపాల యాదవ్, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు హాజ రై శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి,బిఆర్ఎస్ యువ నాయకుడుచించోడు అభిమన్యురెడ్డి,కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత రెడ్డి, ఉమా శంకర్‌గౌడ్, చైతన్యగౌడ్, నాయకులు బి. కృష్ణారెడ్డి, శ్రీకాంత్,ఇమ్ము,టైగర్‌నరసింహ,నాగిరెడ్డి,పర్వత్‌రెడ్డి ఉన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం వినూత్న పథకాలు

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసా గుతున్నాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురు వారం హన్వాడ మండలానికి చెందిన 28మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా అహర్నిశలు శ్రమిస్తూ ఏ సంక్షేమ పథకాన్ని కూడా ఆపకుండా పేద ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పేపర్లలో ఫోజులు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. మొన్న టికి మొన్న జరిగిన వరదలు తాకిడికి తెలంగాణ అంతా అతలా కుతలం అయితే రెండుమార్లు అధికారం కట్టబెట్టిన ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి, అమెరికాలో జల్సాలు చేశారని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బుద్దారం సుధాకర్‌రెడ్డి, మారేపల్లి సురెందర్‌రెడ్డి,హన్వాడ మండలకాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మహేందర్,ఎన్‌పి వెంకటేష్,మహబూబ్‌నగర్ మండల అధ్యక్షులుమల్లు నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్,శివప్రసాద్‌రెడ్డి,రెవెన్యూఅధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఘన సన్మానం

**మక్తల్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి లో మూడవ స్థానంలో నిలిచిన బి.అనితను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల,శాలువాతోఘనంగా సన్మానించి ప్రత్యే కంగా అభినందించారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశా లలో చదువుతున్న బి.అనిత భవిష్యత్తులోమరిన్ని విజయాలు సాధిం చాలనిఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌ప ర్సన్ పావని,విశ్రాంత పిఈటి బి.గోపాలం,పాఠశాల ఛైర్మన్ జగ దీష్,ప్రిన్సిపల్ మహబూబ్‌అలీ, పిఈటీదామోదర్ పాల్గొన్నారు.

## జాతీయ యువజన జిల్లా స్థాయి సంబురాలు

**గద్వాల,సెప్టెంబర్19 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యూత్ ఫెస్టివల్ నిర్వ హింబడుదుంది. కేంద్ర యువజన వ్యవహారల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల బి.నర్సింగ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఐడిఓసి లోని ఏసీఎల్బి షెపి లో కార్యాచరణ ప్రణాళిక కోసం మేందస్తు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి, డివి ఇఒ హృదయ రాజు, డివైఎస్ఒ బిఎస్ ఆనంద్, డిఎస్ఒ భాస్కర్ పాపన్న, సీఎంఓ హంపయ్య తెలుగు అధాయపకులు హరి నాగభూషణం, పవన్ తదితరులు పాల్గొ న్నారు. వివిధ పోటీల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా సైన్స్ మేళా, జానపద నృత్యం, జానపద గేయం, కవితలు, పెయింటింగ్, స్పీచ్, హస్త కళలు, టెక్స్‌టైల్స్,వ్యవసాయ ఉత్ప త్తులు మొదలగునవి అర్హతలు జిల్లాకు చెందిన 15 నుండి 29 సంవత్సరాల యువతి యువకులు రిజిస్ట్రేషన్ చివరి తేది 26.09.2024 యంఎల్‌డి డిగ్రీ కాలేజీ రిజిస్ట్రేషన్, ఇతర వివరముల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు జిల్లా సైన్స్ మేళా భాస్కర్ పాపన్న 9502647200 సాంస్కృతిక కార్యక్ర మాలు, జీవన నైపుణ్యాలు యువ కీర్తి బి.పవన్‌కుమార్ తెలుగు అధ్యాపకులతో మాట్లాడిఇంకా వివరాలుతెలుసుకోవచ్చ అన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**ఉప్పునుంతల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దా పురం గ్రామంలోని తోళ్ల రాముడు చెందిన ఎద్దు విద్యుత్ ఘాతానికి మృతి చెందినట్లు రైతు రోదిస్తూ తెలిపాడు. రాత్రి వేళల్లో తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కరెంటు స్టే వైర్‌కు కంంటు సరఫరా కావడంతో సమీపంలో ఉన్న ఎద్దు దురదృష్టవశాత్తు విద్యుత్ వైర్‌కు తలగడంతో వెంటనే మృతి చెందిందని, దాదాపు ఎద్దు విలువ రూ.70వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ పండుగ ర్యాలీ

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మిలాద్ ఉన్ నబి వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో పట్టణంలోని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బుగ్గమ్మగుట్ట మజీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వారి వారి పిల్లలకు ఇళ్లకు వెళ్లారు. వేడు కల్లో ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డిలు ముస్లిం సోదరులకు పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం కులపెద్దలు, యువకులు,కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్, హెచ్‌ఐవిపై అవగాహన సదస్సు

**అడ్డాకుల,సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో గురువారం హోప్ ఎన్‌జిఒ అనే స్వచ్ఛంద సంస్థ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్‌పై అవగాహన సదస్సుతో ప్రజలకు హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా ఎలా జాగ్రత్తలు తీసుకో వాలని అవగాహన కల్పించారు. అనంతరం 25 మంది స్వచ్ఛందంగా ముందుకువచ్చి హెచ్‌ఐవి ఎయిడ్స్‌కు సంబంధిం చిన వివిధ రకాల రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్య క్రమంలో హోప్ ఎన్జీఓ స్టాఫ్ సుప్రియ, ఓఆర్‌డబ్ల్యు పిసి జ్యోతి,డిసిసి జిల్లా కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిరంగన్నగౌడ్, సీనియర్‌కాంగ్రెస్ నాయకులు ఆజమ్, భీమన్న యాదవ్, సురెందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలరాజు హోప్ ఎన్జీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించి అంటువ్యాధులు ప్రభలకుండా చూసుకోవాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి

**హయత్‌నగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని తద్వారా అంటువ్యాధులు ప్రభలకుండా చూసుకోవచ్చని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం గ్రామంలోని శ్రేయాస్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇళ్లల్లో చెత్తను ఎప్పటికపుడు తరలించేందుకు వాహనాలను ఏర్పాటు చేసామని, తడి, పొడిచెత్తను వేరుచేసి చెత్త తరలించే వాహనాలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శ్రేయాస్ కళాశాల ప్రతినిధులు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సూర్యనగర్ కాలనీ ఫేజ్-2 గణేష్ నిమజ్జనం



నిమజ్జన కార్యక్రమంలో కార్పొరేటర్‌తో కాలనీ మహిళలు

**హయత్‌నగర్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:**
హయత్‌నగర్‌లోని సూర్యనగర్ కాలనీ ఫేజ్-2లో ఏర్పాటుచేసిన గణనాధుడి నిమజ్జన కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాండుమేళాలు, యువతీ, యువకులు, చిన్నారుల నృత్యాలతో గంగమ్మ తీరానికి లంబోదరుడుని తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో గణపతి లడ్డూని 6,11,116రూపాలకు పాడి మద్దెల పద్మవెంకటేష్ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షులు కాసర్ల మహేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దొండనర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బద్దం మహేందర్‌రెడ్డి, కోశాధికారి ఎం.వంశీధర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తపేట గణేష్ లడ్డు రూ.77వేలు



నరేష్‌కు లడ్డును అందజేస్తున్న యశ్పాల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
కొత్తపేట డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయంలో హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య పూజలు జరిగిన వినాయకుడి లడ్డు వేలం పాటలో రూ.77.116 వేలకు చందూరి నరేష్ లడ్డుని దక్కించుకున్నారు. లడ్డును నరేష్‌కు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యువసేన అధ్యక్షుడు బొల్లం యశ్పాల్‌గౌడ్, నాయకులు కిరణ్‌కుమార్, వరుణ్, అవినాష్, తరుణ్‌సింగ్‌ఠాకూర్, రాజేష్, సంప్రీత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.71 లక్షలు పలికిన హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా రైస్ మిల్స్ గణేష్ లడ్డు



రూ.2.71 లక్షలకు గణేష్ లడ్డూను దక్కించుకున్న వేముల శ్రీధర్‌ను అభినందిస్తున్న అమరవాది లక్ష్మీనారాయణ తదితరులు

**మలక్‌పేట ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
మూసారంబాగ్‌లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డు వేలంలో రూ.2.71 లక్షల ధర పలికింది. ఈ సందర్భంగా రైస్ మిల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైస్‌మిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం ప్రతిరోజు పలు సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. గణేష్ లడ్డూను వేలం నిర్వహించగా మహాలక్ష్మి పారాబాయిల్డ్ పోచారం నిర్వాహకులు వేముల శ్రీధర్ రూ.2.71 లక్షలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నరని పేర్కొన్నారు. అదేవిధంగా కలశంను వేలం వేయగా ఆమెటి శ్రీనివాస్ రూ.1,03,000లకు కలశం దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్, ప్రధానకార్యదర్శి రాముని రామనాథం, గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, గౌరవ చైర్మన్ మోటుకూరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి వర గంటి జయరాములు, కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి పాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు



సాహెబ్‌నగర్‌లో శ్రీరామ్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి మండపం వద్ద గణేషుడి లడ్డును వేలంపాటలో పెద్దఅంబర్‌పేటకు చెందిన వీనిత్‌గౌడ్ రూ.5.50 లక్షలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముద్దగౌని జగన్‌గౌడ్, రంజిత్‌గౌడ్, మనీష్‌గౌడ్‌లు వినీత్‌గౌడ్‌ను శలువాతో సత్కరించారు.(వనస్థలిపురం, ప్రభాతవార్త)

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పారిశుధ్య కార్మికుల సేవలు భేష్

### -మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు భేష్ అని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు పారిశుధ్య కార్మికులను సబితా ఇంద్రారెడ్డి శాలువాలతో సన్మానించారు. ఇటీవల జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దాదాపు పది, పన్నెండు రోజుల పాటు కార్పొరేషన్‌లో ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని తొలగించడం ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య తలెత్తకుండా శ్రమించినందుకు గాను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను తన కార్యాలయానికి రప్పించి వారిని సముచితంగా సత్కరించారు. ముఖ్యంగా మహిళా పారిశుధ్య కార్మికులను ఆమె అభినందించి వారు అందించిన సేవలను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందించే సేవలు వెలకట్ట లేనివనీ పరిసరాల పరిశుభ్రత విషయంలో వారే కీలకమని వ్యాఖ్యానించారు. వారు అందించే సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు.

**కమీషనర్, ఇతర అధికారులకు సైతం సన్మానం**

అదే విధంగా మీర్‌పేట్ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్, డిఇఇ వెంకన్న, ఎఇఇ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులను సైతం సబితారెడ్డి శాలువాలతో సన్మానించారు. కార్పొరేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నందుకు, నిమజ్జనోత్సవాలకు చక్కని ఏర్పాట్లు చేసినందుకు వారిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డిలతో పాటు అర్కల కామేష్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, దోమలపల్లి రాజ్‌కుమార్, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిరూర్ బాలరాజ్, సిద్దాలఅంజయ్య పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

## ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి : హాఫీజ్ ముజఫర్

**మలక్‌పేట , సెప్టెంబర్ 19, ప్రభాత వార్త :**
ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి మర్కాజి మిలద్ జూలూస్ కమిటీ ప్రతినిధులు హాఫీజ్ ముజఫర్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబి ప్రదర్శనలను మర్కాజి మిలద్ జూలూస్ కమిటీ ప్రతినిధులు హాఫిజ్ ముజఫర్ తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. భారీ సంఖ్యలో పలువురు మత పెద్దలు, కమిటీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు జీపులు కార్లు ద్విచక్ర వాహనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ప్రదర్శనలు మక్కా మసీద్ వద్ద ప్రారంభమై చార్మినార్, పత్తర్ గట్టి, గుల్జర్ హౌస్ తదితరు ప్రాంతాల మీదుగా మొగల్పురా వోల్టా వద్ద ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సంవత్సరాల నుంచి మిలాద్ ఉన్ నబి ప్రదర్శనలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన నగరంలో గణేష్ నిమజ్జనం మూలంగా 16వ తేదీన జరగవలసిన మిలాద్ ఉన్ నబి ప్రదర్శనలను వాయిదా వేసి సెప్టెంబర్ 19వ తేదీ గురువారం నాడు మిలాద్ ఉన్ నబి ప్రదర్శనలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న హాఫీజ్ ముజఫర్ తదితరులు

## బాలాపూర్ గణేష్ లడ్డూను బహూకరించడానికి మోడీ అపాయింట్‌మెంట్‌ను ఇప్పించండి

### -కేంద్ర మంత్రికి లడ్డూ గ్రహీత శంకర్‌రెడ్డి వినతి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తి విశ్వాసాలకు మారుపేరుగా నిలిచి భక్తుల పాలిట కొంగు బంగారమైన బాలాపూర్ గణేష్ లడ్డూను ప్రధాని నరేంద్రమోడికి బహూకరించడానికి అపాయింట్‌మెంట్ ఇప్పించాలని లడ్డూ వేలం విజేత అయిన తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, బాలాపూర్ బండ్లగూడ సొసైటీ సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కోరారు. కరీంనగర్‌కు తరలివెళ్ళిన శంకర్‌రెడ్డి అక్కడ బండి సంజయ్‌ను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా బాలాపూర్ గణేష్ లడ్డూను రూ.30.01 లక్షలకు వేలంలో తీసుకున్నట్లు వివరించారు. అయితే లడ్డూను దేశం కోసం అహర్నిషలు పని చేస్తున్న మోడీకి అందజేస్తానని ప్రకటించానని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రధాని అపాయింట్‌మెంట్‌ను ఇప్పించాలని శంకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన బండి సంజయ్ నాలుగైదు రోజుల్లో మోడీ అపాయింట్‌మెంట్ లభించేలా ప్రయత్నాలు చేస్తానని శంకర్‌రెడ్డికి హామీనిచ్చారు.



బండి సంజయ్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన బాలాపూర్ లడ్డూ వేలం విజేత కొలన్ శంకర్‌రెడ్డి

## రూ.3.06 లక్షలు పలికిన గౌడ బస్తి గణేష్ లడ్డు



గణేష్ లడ్డూను దక్కించుకున్న పాండుగౌడ్‌ను అభినందిస్తున్న నిర్వాహకులు.

**మలక్‌పేట ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
శ్రీగణేశ ఉత్సవ సమితి గౌడ బస్తి గడ్డిఅన్నారంలో కొలువుదీరిన 25 అడుగుల భారీ వినాయకుడి లడ్డు వేలంలో రూ.3,06,000లకు వనస్థలిపురం చెందిన వ్యాపారవేత్త బి. పాండుగౌడ్ దక్కించుకున్నారు. సమితి సబ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా చిలుకేశ్వర అంజనేయస్వామి ఆలయం ప్రతిష్టాపన



చిలుకేశ్వర అంజనేయస్వామి ఆలయం పునః ప్రతిష్టాపనలో పాల్గొన్న బిజెపి నేత రోమాకర్‌రెడ్డి దంపతులు, అధ్యక్షుడు దాసరి కృష్ణ, గోనె శ్రీకాంత్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :**
చిలుకానగర్ శివాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చిలుకేశ్వర అంజనేయస్వామి దేవాలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక బిజెపి నేత రోమాకర్‌రెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఆలయం అభివృద్దికి తన వంతు చేయూత అందిస్తానని, దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నేతలు రోమాకర్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం రూ.51వేలు, శ్రీకూరి కృష్ణ ముదిరాజ్ రూ.51వేలు, బొమ్మ రమేష్ ఆలయం ముఖ ద్వారం గేటు నిర్మించేందుకు ముందుకు వచ్చినట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాత్ తెలిపారు. ఆలయంలో భక్తులకు వివిధ సౌకర్యాల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు దేవసాని బాలచందర్, గోనె అంజయ్య, అంబటి జగదీష్, మాస శేఖర్, తెలంగాణ సంపత్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:**
ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ సి రెడ్డి, సర్వేశ్వర్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, వెంకటర మణ, యాదగిరి, కెఎస్ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రామంతాపూర్ మసీదులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలోని మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రామంతాపూర్ మసీదులో బిఆర్‌ఎస్ సీనియర్ నేత ఎం.డి.జహంగీర్, చాంద్‌పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఆనందోత్సవాలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు చేసుకుంటారని తెలిపారు. సర్వమానవ, సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా మహ్మద్ ప్రవక్త బోధనలు సాగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు గంధం నాగేశ్వర్ రావు, సూరం శంకర్, చాంద్‌పాషా, వరుణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో రూ.1.38 లక్షలు పలికిన లక్ష్మీనర్సింహ స్వామి కాలనీ గణేష్ లడ్డూ



గణేష్ లడ్డూతో వేలం విజేత కేశవచారి కుటుంబం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
బాలాపూర్ మండలంలోని మీర్‌పేట శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి (ఎస్ఎల్ఎన్ఎస్) కాలనీ గణేష్ లడ్డూ వేలంలో రూ.1.38 లక్షలు పలికింది. భక్తులచే పూజలందుకున్న గణేషుని శోభాయాత్ర సందర్భంగా ఉత్సవ సమితి లడ్డూను వేలం వేశారు. ఈ సందర్భంగా స్థానికుడు మైలవరం కేశవాచారి వినోద రాణి దంపతులు అందరి కంటే ఎక్కువ మొత్తంలో రూ.1.38 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మీర్‌పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఉత్సవ సమితి అధ్యక్షుడు సూరారం శ్రవణ్‌కుమార్, పొన్నాల వెంకటేశ్, ఆనంద్‌గౌడ్, పృథ్వీరాజ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ విద్యార్థులకు ట్యాలీ కోర్సులపై అవగాహన సదస్సు



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ట్యాలి కోర్సుపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ డా.విజయ్‌కుమార్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ట్యాలీ కోర్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ట్యాలీ కోర్సుల నేర్చుకున్న తర్వాత కంపెనీలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రిసోర్స్ పర్సన్, కామర్స్ అసిస్టెంట్ ప్రొ. డా.వి.రాజేంద్రపసాద్ మాట్లాడుతూ కంప్యూటరైజడ్ అకౌంటింగ్, ట్యాలీ ప్రమోజనాలు, వివధ మెలుకవలు, మాన్యువలైస్ అకౌంటింగ్ తదితర అంశాలను నేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం అధిపతి డా.చిందం సత్యనారాయణ, అధ్యాపకులు డా.ఎల్.చంద్రకళ, అకడమిక్ కోఆర్డినేటర్ డా.ఎన్.రాజశ్రీ, పలువురు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



-కొత్తపేట వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా. ఈ కార్యక్రమంలో తొట శ్రీనివాస్‌యాదవ్, బంటి, శ్రీకాంత్ నితిన్, కిరణ్, గౌతమ్‌యాదవ్, కిరణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గంలో జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులందరికీ మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబాల వారు తమకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇపి ్పంచినందుకు సబితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.